ధాన్యం దొంగలెవరు?

- వనపట్లలో మరో 502 బస్తాల గుర్తింపు
- మరో రెండు వాహనాలు స్వాధీనం
- 'నమస్తే తెలంగాణ' కథనంతో చలనం

వనపర్తి, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన 'సర్కారు ధాన్యం.. దర్జాగా మాయం!' కథనంపై పోలీసుల్లో చలనం మొదలైంది. వనపర్తి జిల్లాలో మంత్రి జూపల్లి కృష్ణారావు స్వగ్రామమైన పెద్దగడపలోని ప్రభుత్వ గోదాం నుంచి అర్ధరాత్రి వేళ ధాన్యం బస్తాలను తరలిస్తూ అడ్డంగా దొరికిన దొంగల ముఠా వ్యవహారంలో డొంక కదులుతున్నది. వనపర్తి సీఐ నాగభూషణరావు ఆధ్వర్యంలో పాన్‌గల్, చిన్నంబావి, పీపనగండ్ల ఎస్సైల పర్యవేక్షణలో వడ్ల బస్తాల తరలింపుపై విచారణ చేస్తున్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ నేపథ్యంలో నాగర్‌కర్నూల్ మండలం వనపట్లలో ఒక వ్యాపారికి చెందిన షెడ్డులో నిల్వ చేసిన మరో 502 ధాన్యం బస్తాలను గుర్తించి చిన్నంబావి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వడ్ల బస్తాలను తరలించినట్టుగా భావిస్తున్న మరో రెండు బొలేరో వాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా, పెద్దగడలోని ప్రభుత్వ గోదాంలో ఇంకా నిల్వ ఉన్న వడ్ల బస్తాల లెక్క తేల్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, యజమాని శ్రీనివాసులు మాత్రం 28,400 బస్తాల వరకు తక్కువగా ఉన్నాయని చెప్తుండగా.. పోలీసులు మాత్రం 13,900 బస్తాల తేడా ఉన్నదని చెప్పినట్టుగా తెలిసింది. ఇద్దరి లెక్కల్లో తేడా ఉన్నందున ఎంత మేర లోటు అన్నది స్పష్టత రావడం లేదు. అయితే, ధాన్యం బస్తాలతో కూడిన మరో మూడు లారీలను వనపర్తి, నాగర్‌కర్నూల్ ప్రాంతంలో గుర్తించినట్టు తెలుస్తున్నప్పటికీ, ధ్రువీకరణ కాలేదు. ఇప్పటివరకు డ్రైవర్లు, కొందరు కూలీలు, ఒకరిద్దరు వ్యాపార సంబంధీకులు, చిన్న వ్యాపారుల చుట్టూ ఈ వ్యవహారాన్ని తిప్పుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నమస్తే ఎఫెక్ట్

జూపల్లి ముఖ్య అనుచరుల ప్రమేయం!

బియ్యం మాయమైన గోదాం మంత్రి జూపల్లి కృష్ణారావు స్వగ్రామంలో ఉండగా, ఈ వ్యవహారంలో ఇప్పటివరకు బయటపడుతున్న వారంతా పెద్దకొత్తపల్లి మండలంలో ఆయనకు ముఖ్య అనుచరులుగా ముద్ర ఉన్నవారే కావడం హాట్ టాపిక్‌గా మారింది. వనపట్లలో పట్టుబడిన ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముతుండటంతోనే అక్కడి వ్యాపారి కొనుగోలు చేసినట్టు తెలుస్తున్నది. ఆదివారం పట్టుబడిన బొలేరో వాహనాలకు నెంబర్లు కూడా లేకపోవడంతో ఇదంతా పథకం ప్రకారమే జరిగిందా? అన్న అనుమానాలకు బలం చేకూరుతున్నది. దొంగ దందాకు ఉపయోగించిన వాహనాలను సైతం గుర్తించకుండా జాగ్రత్తలు తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

పత్తాలేని పౌరసరఫరాల శాఖ

వనపర్తి జిల్లాలోని గోదాంలో నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలు తరలించుకుపోతున్నా పౌరసరఫరాల శాఖ అధికారులు పత్తాలేకుండా పోయారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రాథమిక సమాచారం తెలుసుకుందామని ప్రయత్నించినా ఆ శాఖ అధికారులు అందుబాటులో ఉండటంలేదట. పౌరసరఫరాల శాఖ నిర్వాకం వల్లే ఇలాంటి ఘటనలకు ఆస్కారం ఏర్పడిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలను రాత్రిళ్లు దొంగల ముఠా తరలించుకుపోతున్నా సివిల్ సప్లయ్ శాఖ నిద్ర వీడటం లేదు. ధాన్యం బస్తాల తరలింపు వ్యవహారంపై వనపర్తి సీఐ నాగభూషణరావును ఫోన్‌లో వివరణ కోరగా విచారణ కొనసాగుతున్నదని, పూర్తయిన వెంటనే వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

ఐపడీవీఎల్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ భూమేశ్‌కుమార్

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 25 : ఇండియన్ అసోసియేషన్ ఫర్ డెర్మటాలజిస్ట్, వెనిరాలజిస్ట్, లెప్రాలజిస్ట్ (ఐఏడీవీఎల్) 2024-25 ఎన్నికల్లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ చిన్నపిల్లల చర్మవ్యాధుల వైద్య నిపుణుడు డాక్టర్ కటకం భూమేశ్‌కుమార్ ఎన్నికయ్యారు. రెండేండ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం సూర్యాపేటలోని ప్రభుత్వ దవాఖానలో చర్మవ్యాధుల విభాగం హెచ్‌వోడీగా, గాంధీ దవాఖానలో పిడియాట్రిక్ డెర్మటాలజీ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్‌గా అయన విధులను నిర్వర్తిస్తున్నారు. ఐఏడీవీఎల్ తెలంగాణ శాఖ ద్వారా ఆయన చర్మవ్యాధుల పట్ల సామాన్య ప్రజలను, కొత్త డాక్టర్లను చైతన్యపరిచే అనేక అవగాహనా శిబిరాలను నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలో జన్మించిన డాక్టర్ భూమేశ్‌కుమార్ గాంధీ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చదివారు.

లైంగికదాడి వివరాల వెల్లడిపై సీరియస్

- బాధితురాలి వివరాలు బయటపెట్టిన వారిపై పోక్సో కేసు

బంజారాహిల్స్,ఫిబ్రవరి 25: లైంగికదాడికి గురైన బాలిక వివరాలు వెల్లడయ్యేలా వార్తా కథనం ప్రచురించిన తెలుగుప్రభ దినపత్రిక యాజమాన్యంతోపాటు విలేకరిపై ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. లైంగికదాడి ఘటనలో వివరాలు బయటపెట్టిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. నిందితులపై ఐపీసీ 228 (ఏ), 23 (2)ఆఫ్ పోక్సో యాక్ట్, 74 ఆఫ్ జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.

క్యాన్సర్ చికిత్సకు నూతన విధానాలు అవసరం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): క్యాన్సర్ వ్యాధిగ్రస్థులకు చికిత్స చేసేందుకు నూతన వైద్య విధానాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని పరిశోధకులు ఉద్ఘాటించారు. ఐఐటీలో జరిగిన జాతీయ సదస్సులో వారు క్యాన్సర్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. క్యాన్సర్ ఇమ్యూనో థెరపీలో మరింత పురోగతి కోసం కాంబినేషన్ థెరపీలు, ప్రత్యామ్నాయ చికిత్స విధానాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని బెంగుళూరుకు చెందిన ఆరీజెన్ సంస్థ సీఈవో డాక్టర్ మురళి రామచంద్ర వివరించారు.

క్షయకు చెక్ పెట్టేందుకు మోడ్రన్ బయాలజీపై దృష్టి

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): క్షయ (టీబీ)తోపాటు ప్రపంచాన్ని కలవరపెడుతున్న వివిధ రకాల కొత్త వ్యాధుల నియంత్రణ కోసం హైదరాబాద్‌లోని సీడీఎఫ్‌డీ మోడ్రన్ బయాలజీపై దృష్టి సారించింది. డాక్టర్ సంగీత ముఖోపాధ్యాయ్ నేతృత్వంలోని సీడీఎఫ్‌డీ బృందం ఇమ్యూనాలజీ, డ్రగ్ డిస్కవరీ, ఇన్ఫెక్షన్ బయాలజీపై పరిశోధనలు సాగిస్తున్నది. క్షయ వ్యాధి నిర్మూలనతోపాటు వివిధ వ్యాధులకు చెక్‌పెట్టే మందుల తయారీలో ఈ పరిశోధనలు ఎంతో కీలకపాత్ర పోషిస్తాయని సీడీఎఫ్‌డీ వర్గాలు చెప్తున్నాయి.

సౌర విద్యుత్తుతోనే పర్యావరణ పరిరక్షణ

- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క వెల్లడి
- భద్రాద్రి జిల్లా రామవరంలో సోలార్ ప్లాంట్ ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): సోలార్ విద్యుత్తే ప్రత్యామ్నాయ మార్గమని, ఈ విద్యుత్తుతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలోనూ నూతన విద్యుత్తు పాలసీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియాలోని రామవరంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తు ప్లాంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. థర్మల్ పవర్ ప్లాంట్ల కారణంగా పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సోలార్ విద్యుత్ ఉత్పత్తిని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఓపెన్‌కాస్టుల్లో ఓవర్ బర్డెన్ తీసిన తర్వాత అక్కడ సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, రాందాస్‌నాయక్, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కూనంనేని సాంబశివరావు, మట్టాదాగమయి తదితరులు పాల్గొన్నారు.





BLOCKBUSTER ENTERTAINER
2వ వారం
SUNDEEP KISHAN
ఊరు పేరు భైరవకోన
A VI ANAND FANTASY
సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.30,10.30PM
పీవీఆర్ - బంజారాహిల్స్ 2.00PM
పీవీఆర్ పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,10.30PM
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,11.00
పీవీఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,7.50,11.00
పీవీఆర్ గలేరియా - పంజాగుట్ట 11.05,8.00PM
పీవీఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,11.00PM
పీవీఆర్ ఏవిఆర్ - మూసారంబాగ్ 11.45,11.00PM
పీవీఆర్ పెప్లవ్ ప్లైమ్ - గచ్చిబౌలి 2.00PM
పీవీఆర్ బుకాన్ - హైటెక్ సిటీ 11.20,7.50PM
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.20,10.30
పీవీఆర్ ఎఫ్2 ఎ/సి - మల్లాపూర్ 7.40PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 4.30PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 4.30PM
Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 12.00,10.40PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,7.00PM
Cinepolis సుధ - శాలిబండ 4.25PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 7.50PM
మీరజ్ సినిమాస్ - ఐడిఏఎల్ 4.50PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 4.50PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.40PM
లక్ష్మీసరసింహా - మియాపూర్ 1.40PM
అమీర్‌పేట్ 1.45,7.40,10.20
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాక్యాలి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
పంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
AMB గచ్చిబౌలి 10.30,1.30,7.30,10.20
INOX బంజారాహిల్స్ 4.10,10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 5.00,10.30PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 2.00PM
INOX పశ్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 2.20,7.50PM
INOX అశోక - వై.జంక్షన్ 1.45,7.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 7.30PM
MOVIETIME ప్లైమూల్ - సనత్‌నగర్ 4.00PM
AMB ఎఎంఆర్ 70 ఎ/సి- మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00,5.30PM
ASIAN పీవీ మ్యాక్స్ - ఉప్పల్ 4.15,10.35PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 7.40PM
MULTIPLEX విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 7.30,10.30PM
పినీప్లానెట్ - కొంపల్లి 1.15,7.25PM
ASIAN భవంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.30,10.30PM
పినీమార్ట్ - ఆర్.సి.పురం 4.35,10.30PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 4.15,10.25PM
JP జెపి - చందానగర్ 10.50,1.30,7.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.35,7.35PM
ఫ్రా కాంప్లెక్స్ - చింతల్ 2.30,9.30PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 4.15,10.30PM
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
హుపర్ - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ప్పహ్న 70 ఎ/సి - కాటేదాన్ 2.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వరంగల్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్
పివిఆర్ ఎఫ్2 సినిమా - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
మానస కమల - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట
దేవి 70 ఎ/సి - జనగాం
MRR ఆశ్విని ఎ/సి - పాకాల
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
విజిత మూవీ మ్యాక్స్ - చేర్యాల
మానస కళామందిర్ - నెక్కొండ
మెహర్‌రంగ్ ఎ/సి - పరకాల
లక్ష్మీ 70 ఎ/సి - దొర్నకల్
ఖమ్మం జిల్లా
శ్రీకరమల - ఖమ్మం
బాలాజీ ఎ/సి- సత్తుపల్లి
వెంకటేశ్వర ఎ/సి- పాల్వంచ
భూక్య ఎ/సి- కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
వాసవి 70 ఎ/సి - వైరా
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
సాయిబాబా -నేలకొండపల్లి
లక్ష్మీఏవీప్లెక్స్ - కల్లూరు
వెంకటరమణ - తల్లాడ
కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
సుకాఏఆర్‌శ్రీవాసా - కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
ఐమల్ 70 ఎ/సి - సిరిసిల్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
యస్‌ఆర్ శ్రీనివాస - మంథాని
లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
శ్రీరాఘవాజేశ్వరి - వేములవాడ
ఐకెఎం ఎ/సి - హుస్నాబాద్
రాజశ్రీ పినిమాస్ - రాయల్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
రామకృష్ణ - యెల్లారెడ్డిపేట్
శ్రీనివాస - రాజరాంపల్లి
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
చంద్ర ఎ/సి - ధర్మపురి
నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
గీతా ఉపేంద్రపాటి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
యుహేశ్వరి - బాన్సువాడ
హుపర్‌వ్ ఎ/సి - భీమ్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - పెట్లం
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
మహబూబాబాద్ జిల్లా
ఎవిడి తిరుమల కాంప్లెక్స్ - మహబూబాబాద్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 ఎ/సి - మనపర్తి
మల్టీప్లెక్స్ - గద్వాల్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్
విపరూంబ - ముక్తిపాడు
పల్లొంధ్ర జిల్లా
సుబాస్ ఎ/సి - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
విట్రోస్ పినిప్లెక్స్ - మిర్యాలగూడ
పప్ప 70 ఎ/సి - సూర్యాపేట్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
జిబాచెఆర్ ఎ/సి- కోదాడ
ఏషియన్ శ్రీనివాస కోదాడ
విష్ణురామ్ పినిమాస్ - కోదాడ
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
మహాలక్ష్మి ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
లక్ష్మీ 70 ఎ/సి - మాల్
లక్ష్మీ - యాదగిరిగుట్ట
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటరమణ - నేరేడుచర్ల
పద్మనారాయణ - చందూర్
లక్ష్మీ - నాంపల్లి
పద్మావతిపిపి - దామచర్ల
అదిలాబాద్ జిల్లా
మహేశ్వరి ఎ/సి - ఆదిలాబాద్
జెబుని గోల్డ్ - మంచిర్యాల
తిరుమల 70 ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
రాఘవేంద్ర - జన్నారం
శ్రీనివాస - చెన్నూర్
మెదక్ జ